తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ సోమవారం 21 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజిలు : 1

# ఎమ్మెల్యే సామేల్ ఆస్తులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## ధర్మారంలో రూ.2 కోట్లతో కడుతున్న మూడంతస్తుల భవనానికి డబ్బులెక్కడివి

## మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాంపాక నాగయ్య

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని విమర్శించే అర్హత ఎమ్మెల్యేకు లేదు
- సామేల్‌కు రెండుసార్లు గిడ్డంగుల చైర్మన్ పదవి ఇప్పించింది జగదీష్‌రెడ్డి కాదా
- వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తిలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే..వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

ప్రజావారధి/మోత్కూరు


తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తన ఆస్తుల వివరాలను శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల ముందు పెట్టాలని మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మోత్కూరు మండలం రాగిబావి మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలువక ముందు సామేల్ ఆస్తులెన్ని.. గెలిచిన తర్వాత ఈ మూడేళ్లలో ఎన్ని ఆస్తులు సంపాదించి ప్రజలకు చెప్పాలన్నారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి రూ.50 వేలు లేని కూడా లేని సామేల్ తన స్వంత గ్రామం ధర్మారంలో సుమారు రూ.2 కోట్లతో కడుతున్న మూడంతస్తుల భవనానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉందన్నారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిపై మాట్లాడే నైతిక అర్హత ఎమ్మెల్యే సామేల్‌కు లేదని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో సామేల్‌కు రెండుసార్లు గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవి జగదీష్‌రెడ్డి పుణ్యమేనన్నారు. కేసీఆర్ సామేల్‌ను గుర్తించి బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షునిగా కూడా నియమించారని, పార్టీలో పదవులు పొంది గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవితో ఆర్థికంగా స్థిరపడింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. తుంగతుర్తిలో అనుకోకుండా ఎమ్మెల్యే అయిన సామేల్ గతాన్ని మరిచి మాట్లాడుతున్నారని, మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులను విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తుంగతుర్తిలో గంటెడు ఇసుక తీయనని చెప్పిన సామేల్ రోజూ వందల లారీల ఇసుక ఎలా పోతుందని, అక్రమంగా, దొడ్డిదారిన ఆస్తులెలా కూడబెడుతున్నారో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేండ్లలో చేసిందేమీ లేకపోవడంతో ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారని, ప్రజాగ్రహాన్ని తట్టుకోలేక ఫాంహౌస్‌లు, భూములంటూ డైవర్ట్ రాజకీయం చేస్తున్నారని, ఈ మూడేళ్లలో ఒక్క అవినీతినైనా ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు అక్రమంగా ఎన్నో ఆస్తులు కూడబెడుతున్నారని, భూములు ఎలా కొల్లగొడుతున్నారో తెలంగాణ ప్రజలకు అర్థమైందన్నారు. దళితులను ఉద్ధరిస్తున్నారని చెబుతున్న ఎమ్మెల్యే సామేల్ మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు చెందిన 254 మంది దళితులకు వచ్చిన దళితబంధును ఎందుకు అడ్డుకుంటున్నారని, మూడేండ్లు లబ్ధిదారులు నీచుట్టూ తిరుగుతున్నా దేనికోసం విడుదల చేయించడం లేదని ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఈ మూడేండ్లలో ఎమ్మెల్యేగా ఏ ఒక్క దళిత కుటుంబాన్నైనా ఆదుకున్నారా అని ప్రశ్నించారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వందల కుటుంబాలకు దళిత బంధుతో ఆర్థిక భరోసా కల్పించారని, ఇప్పటి వరకు ఆయన చేసిన అభివృద్ధి పనులేనని, ఆయన తెచ్చిన నిధులతోనే తిరిగి మళ్లీ శంకుస్థాపనలు చేయడం తప్పా ఎమ్మెల్యేగా సామేల్ కొత్తగా నిధులు తెచ్చి చేసిన పనులేవీ లేవన్నారు. ఎమ్మెల్యే సామేల్ తన కుటుంబ ఆస్తులు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని స్వంత పార్టీ నాయకులు, కార్యకర్తలే దుమ్మెత్తి పోస్తున్నారని, స్వంత కార్యకర్తలకే న్యాయం చేయలేని ఆయన బీఆర్ఎస్ నాయకులపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సాగునీరు లేక, కరెంట్ కోతలతో రైతాంగం అరిగోస పడుతుందని, ప్రభుత్వానికి రైతుల బాధలను పట్టించుకునే తీరిక లేకుండా పోయిందన్నారు. మూడేండ్లు గడిచిపోయాయని, వచ్చే రెండేళ్లలో కూడా ఏం చేయలేమనే సీఎం రేవంత్‌రెడ్డి పూటకో అబద్ధం చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రైతులకు, ప్రజలకు కాంగ్రెస్ పాలన పూర్తిగా అర్థమైందని, ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో తుంగతుర్తి బీఆర్ఎస్ జెండా ఎగరడం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.



తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
సోమవారం
21 - 09 - 2026



# పేదలకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



## కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి

## మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న

## 10 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**ప్రజావారధి/మోత్కూరు**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు కష్టాల్లో ఉన్నవారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తుందని కాంగ్రెస్ జిల్లా మాజీ ఉ పాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మోత్కూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న అన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మోత్కూరుకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3.88 లక్షల చెక్కులను ఆదివారం వారు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం ఇబ్బంది పడకుండా కష్టకాలంలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గుంటి అనూష రూ.26వేలు, ఉపేందర్ రూ.28500, కనుకు ధనలక్ష్మినాగరాజు రూ.20వేలు, షేక్ రాఫీత రూ.18వేలు, దేవర మధు రూ.90వేలు, జిట్టా పద్మ రూ.20వేలు, ఎల్లంల మల్లమ్మ రూ.20వేలు, పగిడిపల్లి రాములు రూ.36వేలు, నర్రె శ్రీశైలం రూ.30వేలు, గిరకత్తుల శోభన్ బాబు రూ.లక్ష సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపల్ కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న గౌడ్, బీసు శ్రీకాంత్ గౌడ్, మెంట రమణనాగేష్, కుర్మిళ్ల ప్రమీలరాములు, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీను, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ కుమార్ యాదవ్, యూత్ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు అవిశెట్టి మధు యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లెపల్లి శ్రావణ్, బీసు రాహుల్, బీసు వెంకటేష్, యోగానందం తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరులో గణేషుని వద్ద అన్నదానం

**ప్రజావారధి/మోత్కూరు**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పాత పెట్రోల్ వద్ద సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కమిటీ సభ్యుడు





ఆకుల పరుశరాములు భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గనగాని శైలజనర్సింహ, పన్నాల శ్రీవిద్యశ్రీనివాస్ రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు ముప్ప మల్లారెడ్డి, మజ్జిగ మధుసూదన్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తమ్మినేని శ్రీనివాసరావు, బుడ్డి వెంకన్న, భాస్కర్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, సుదగాని యాదగిరి గౌడ్, బొటిక నాగరాజు, ఎండి.అబ్బాస్, ఎండి.చోటు, రియాజ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.